క్లుప్తంగా

రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు విద్యార్థి ఎంపిక

మిర్యాలగూడ : మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలకు చెందిన కాతోజు రుషి రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ లీమా మేరి తెలిపారు. ఇటీవల దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన బాల, బాలికల జిల్లా స్థాయి అండర్ 14 ఖోఖో పోటీల్లో రుషి అత్యుత్తమ ప్రతిభ కనబర్చి హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. మంగళవారం ప్రతిభ చాటిన విద్యార్థి రుషిని ఆమె అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ నాగలక్ష్మీ, ఉపాధ్యాయులు ఉన్నారు.

అధ్యాపకులను నియమించాలని వినతి

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిందీ, సోషల్ అధ్యాపకులను నియమించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం సబ్‌కలెక్టర్ అమిత్‌నారాయణ్‌కు వినతిపత్రం అందజేశారు. కళాశాలలు ప్రారంభమై నెలలుగా గడుస్తున్నా లెక్చరర్లు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా స్పందించి తక్షణమే అధ్యాపకులకు నియమించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు సైదానాయక్, వీరన్న, సుమాన్, సమీర్, సూర్య, అఖిల్, రఫి, వెంకటేశ్వర్లు, అనిల్ ఉన్నారు.

వినికిడి యంత్రాలు పంపిణీ

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ఆశ్రయ్, ఆకృతి సంస్థ బదిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 20మంది విద్యార్థులకు వినికిడి యంత్రాలను ఆశ్రయ్ ఆకృతి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు డీపీకే బాబు సహకారంతో పంపిణీ చేశారు. అలాగే రూ.లక్ష విలువ చేసే టీవీ బహూకరించారు. రూ.5లక్షల విలువగల వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సమన్వయకర్త అబ్దుల్ రహీం, డా.ప్రవీణ్, జయంత్, సోలిడార్ సంస్థ నిర్వాహకులు దార్ల భాస్కర్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

పెద్దవూర : ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం కాంగ్రెస్ నాయకులు బాధితుల నివాసాలకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు కిలారీ మురళీయాదవ్, నాయకులు కర్నాటి పద్మారెడ్డి, కోట అంజి, కర్నాటి మధుసూధన్‌రెడ్డి, కోట లక్ష్మయ్య, రంజాన్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గుర్రంపోడు : మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే రోగాల బారిన పడకుండా ఉంటామని మండల ప్రత్యేక అధికారి, సీఎస్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని జూనూతల గ్రామంలో మండల స్థాయి అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. జ్వర సర్వేల సంబంధించిన వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీఓ మంజుల, ఆర్ఐ సైదులు ఉన్నారు.

అడవిదేవులపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంఎస్ఓ రామావత్ దస్రు, ఎంపీడీఓ కరుణాకర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని ఉల్సాయిపాలెం గ్రామంలో పారిశుద్ధ్య వ్యవస్థతో పాటు ప్రాథమిక పాఠశాలను వారు సందర్శించారు. అనంతరం అడవిదేవులపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం వంటలను పరిశీలించారు. వారి వెంట ఎంపీఓ మోహసిన్ బిన్ అహ్మద్, డాక్టర్ సయ్యద్ అజహర్ అహ్మద్, డాక్టర్ శ్రీరామాంజనేయులు, ఏపీఓ సూరనాయక్, పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ


ఆధారాలు సేకరిస్తున్న క్లూస్‌టీం

హాలియా: పట్టణంలోని సాయిప్రతాప్‌నగర్ కాలనీలో మంగళవారం పట్టపగలే గుర్తుతెలియని వ్యక్తులు తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాజీ ఎంపీటీసీ చెరుపల్లి ముత్యాలు సాయిప్రతాప్‌నగర్ కాలనీలో నివాసముంటున్నాడు. మంగళవారం మధ్యాహ్నం ముత్యాలు పని నిమిత్తం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లాడు. ఇది గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు ముత్యాలు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలో దాచిన రూ.1,70,000 నగదు ఎత్తుకెళ్లారు. ముత్యాలు పని ముగించుకొని ఇంటికి వచ్చేసరికి తాళం పగులగొట్టి ఉండడంతో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్‌రెడ్డి పేర్కొన్నారు.

ఐలమ్మ ఆశయాలు సాధిద్దాం


మిర్యాలగూడ : చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి


దేవరకొండ : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

మిర్యాలగూడ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని సాగర్ రోడ్డులో ఆమె విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సాయుధ పోరాటంలో రజాకారులను ఎదురించి అనేక మందికి పోరాట స్ఫూర్తిని నింపిన యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, రజక సంఘం నాయకులు దోసపాటి రవి, యాదగిరి, దుర్గయ్య, సుధాకర్, తుకారం, పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మీ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అరుణ, మంగమ్మ, లక్ష్మీ, ఎల్లమ్మ, పుల్లమ్మ, విజ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆమె విగ్రహానికి సాధినేని శ్రీనివాస్‌రావు, రేపాల పురుషోత్తంలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండేటి సరిత, చిలుకూరి శ్యామ్, శ్రీనివాస్‌రెడ్డి, శివ, వీటీ, శంకర్, భరత్, శ్రీకాంత్ రెడ్డి, కొండేటి శేఖర్, గజ్జల వెంకటేష్ పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో

మిర్యాలగూడ అర్బన్ : తెలంగాణ ఉద్యమంతో మహిళల హక్కుల కోసం విరోచిత పోరాటాలు చేసిన చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం పట్టణంలోని ఘనంగా నిర్వహించారు. సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేశ్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చాకలి ఐలమ్మకు ఎమ్మెల్యే నివాళి

నాగార్జునసాగర్ : చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కౌన్సిలర్లు రామకృష్ణ, నాగరాణి, మందా రఘువీర్, రమేశ్‌జీ, రాంబాబు, చంద్రశేఖర్‌రెడ్డి, కొండలు, శ్రీను, పాల్గొన్నారు.

దొరల గడీలను కూల్చిన వీరనారి ఐలమ్మ

చింతపల్లి : మండల పరిధిలోని మదనాపురం వద్ద చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పలు పార్టీ, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

దేవరకొండ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, బాబ, చంద్రమౌళి, మధు, రేణుగౌడ్, ఇలియాస్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య,జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పునూతల వెంకటయ్య, నూనె రామ స్వామి, వలమల్ల ఆంజనేయులు, జూలూరి వెంకట్రాములు, వెంగళయ్య, యాదయ్య ఉన్నారు.


నాగార్జున సాగర్ : ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జైవీర్‌రెడ్డి

ఐలమ్మ పోరాటం నేటి సమాజానికి ఆదర్శం

హాలియా : విసునూరు దొరలకు ఎదురొడ్డి నిలిచిన చాకలి ఐలమ్మ పోరాటం నేటి సమాజానికి ఆదర్శమని సాగర్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు ఎడారి నరేశ్, అనుముల మండల అధ్యక్షుడు నారాయణ దాసు అంజయ్య అన్నారు. ఐలమ్మ రజక సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హాలియా పట్టణంలో ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంజయ్య, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు కృష్ణ, యూత్ అధ్యక్షుడు సతీష్, నాయకులు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.


హాలియా : ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు


దేవరకొండ : ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్


మిర్యాలగూడ : ఐద్వా ఆధ్వర్యంలో..

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

మిర్యాలగూడ : విద్యార్థినులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. మంగళవారం స్థానిక మినా మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో ఇండక్షన్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా మొదటి సంవత్సరం విద్యార్థినులకు లకు సైబర్ నేరాలు– సోషల్ మీడియా ప్రభావం అనే అంశంపై కార్యక్రమం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులు ప్రస్తుతం జరుగుతున్న అఘాయిత్యాలను ముందుగాను పసిగట్టి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అదే విధంగా గోల్స్ సెట్టింగ్ అండ్ అచీవ్‌మెంట్ అనే అంశంపై సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్ విద్యార్థులకు వివరించారు. ఇష్టంతో చదివితే జీవితంలో ఏదైనా సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎండి.మహమ్మద్‌అలీ, వన్ టౌన్ సీఐ కరుణాకర్, టూటౌన్ సీఐ నాగరాజు, షీటీం మేనేజర్ తబిత, డైరెక్టర్ షహలాబుతుల్, వైస్ ప్రిన్సిపాల్ వాణి, భారతి, పూజ, కరుణాకర్, మహేష్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

అన్ని జ్వరాలు డెంగీ కాదు

● డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్

మిర్యాలగూడ అర్బన్ : అన్ని జ్వరాలు డెంగీ కావని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగులుకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. జ్వరం తగ్గిన తరువాత చాలా వరకు కీళ్ల నొప్పులు ఉన్నాయని అవి డెంగీ లక్షణాలు కాదని తెలిపారు. అనంతరం వైద్య సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులలో కాన్పుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని సాధ్యమైనంత వరకు నార్మల డెలివరీలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోయిద్, డిప్యూటీ డీఎంహెచ్ఓ గీతావాణి, సీహెచ్ఓ మోతీలాల్, ప్రభాకర్ తదితరులున్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని ధర్నా



ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, కార్మికులు

దేవరకొండ : మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. కార్మికులకు నెలకు రూ.10వేలు వేతనాన్ని ప్రభుత్వం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్లకు, నిత్యావసర సరుకులకు ప్రభుత్వమే డబ్బులు చెల్లించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జూలూరి వెంకట్రాములు, జంగమ్మ, ధనలక్ష్మి, , మల్లయ్య, యాదయ్య, ఝాన్సీ, తదితరులున్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తిచేయాలి


హాలియా : అలీనగర్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్, అదనపు కలెక్టర్

హాలియా : అలీనగర్ (14వ మైల్) సమీపంలో ఉన్న సాగర్ ఎడమ కాల్వ బ్రిడ్జి వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర అధికారులను ఆదేశించారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అలీనగర్ (14వ మైలు రాయి) వద్ద నిర్వహించే గణేశ్ విగ్రహాల నిమజ్జన ప్రదేశాన్ని మంగళవారం వారు సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. అలీనగర్ వద్ద నిర్వహించే గణేష్ నిమజ్జనం సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా బారికేడింగ్, క్రేన్లు, లైటింగ్, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. వారి వెంట అదనపు ఎస్పీ రాములు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సలహాదారు యడవెల్లి నరేందర్‌రెడ్డి, కమిషనర్ రామ దుర్గారెడ్డి, తహసిల్దార్ జయశ్రీ, విద్యుత్‌శాఖ అధికారులతో పాటు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

డిండి : మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టు వద్ద వినాయకుడి నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం తహసీల్దార్ ఆంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు వద్ద ఎలాంటి ప్రమాద ఘటనలు జరగకుండా విద్యుత్ దీపాలు, స్టేజీ ఏర్పాటు చేసి క్రేన్ సాయంతోనే విగ్రహాలు నిమజ్జనం జరిగేలా బుధవారం సాయంత్రం వరకు ఏర్పాట్లు పూర్తయ్యేలా చూడాలని సంబంధితాధికారులకు సూచించారు. ఆయన వెంట ఎస్ఐ.రాజు, ఎంపీడీఓ డానియల్ తదితరులున్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మిర్యాలగూడ టౌన్ : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. మంగళవారం వనమహోత్సవంలో భాగంగా రైల్వే స్టేషన్ రోడ్డులో ఎస్‌పీఆర్ స్కూల్, శివాణి స్కూళ్ల సమీపంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అవసరమైన మొక్కలు ఎన్ఎస్‌పీ క్యాంపులో వాటర్ ట్యాంకు వద్ద అందుబాటులో ఉన్నాయని, కొన్ని రకాల పూలమొక్కలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ అధికారిని శ్వేతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

మిర్యాలగూడ అర్బన్ : గణేష్ మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని మిర్యాలగూడ ఫైర్ ఆఫీసర్ యాదగిరి అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు మండపాలను అగ్నిమాపక సిబ్బందితో కలిసి సందర్శించారు. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరిగితే తీసుకునే జాగ్రత్తలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బందితో పాటు మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

పోషకాహారంతో వ్యాధులు దూరం


మాట్లాడుతున్న సీడీపీఓ మమత

మిర్యాలగూడ టౌన్ : పోషకాహారంతోనే వ్యాధులు దూరమవుతాయని మిర్యాలగూడ అర్బన్ ఐసీడీఎస్ సీడీపీఓ రేఖ మమత అన్నారు. మంగళవారం గాంధీనగర్ సెక్టార్ పరిధిలోని గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నజియాబేగం, అంగన్‌వాడీ టీచర్లు తూడి అరుణ, ధనలక్ష్మి, ఉమారాణి, ఆయాలు రజియా బేగం, లక్ష్మీకాంతంలతో పాటు గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులున్నారు.

డిండి : మండల పరిధిలోని ఎర్రారంలో పోషక మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు పోషక విలువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ సూపర్ వైజర్ రేణుకారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

రైతులను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

త్రిపురారం : రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ విమర్శించారు. త్రిపురారం మండల కేంద్రంలోని రైతు వేదిక ముందు ఎలాంటి షరతులు లేకుండా మండలంలోని రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రెండు రోజులుగా రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మంగళవారం రైతుల నిరసనకు నోముల భగత్ యాదవ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులతో రుణమాఫీపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమంలో త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, కామర్ల జానయ్య, పావనగుండ్ల వెంకటాచారి, గుండెబోయిన వెంకటేశ్వర్లు, బైరం కృష్ణ, దైద రవి, ఉల్లెందుల ఏల్లయ్య, బోడ్డు చిన సాయిలు, మెండె వీరయ్య, మట్టయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

హాలియా : అనుముల మండలంలోని హజారిగూడెం గ్రామానికి చెందిన పల్లెబోయిన పెద్ద సాంబయ్య ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మంగళవారం బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఆవుల వెంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు వెంకన్నకు బీఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యత్వం ఉన్నందున ప్రమాద బీమా కింద మంజూరైన రూ. 2లక్షల చెక్కును భగత్ బాధిత కుటుంబానికి అందజేశాడు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ రాష్ట్ర మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మాజీ వైస్ చైర్మన్ సుధాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ పాపయ్య, నాయకులు ఉన్నారు.

తిప్పర్తి సురేష్‌రెడ్డి సేవలు మరువలేనివి


దేవరకొండ : సురేష్‌రెడ్డి విగ్రహ ఆవిష్కరణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : దేవరకొండ మాజీ మార్కెట్ చైర్మన్, తెలుగుపల్లి మాజీ సర్పంచ్ తిప్పర్తి సురేష్‌రెడ్డి సేవలు మరువలేనివని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. తెలుగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సురేష్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆయన మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామపంచాయతీ సర్పంచ్‌గా, దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సురేష్‌రెడ్డి అందించిన సేవలను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, కృష్ణయ్య, నాగభూషణం, వేమన్ రెడ్డి, రేఖ శ్రీధర్‌రెడ్డి, సిరాజ్ ఖాన్, వేణుధర్‌రెడ్డి, జాన్‌యాదవ్, నర్సింరెడ్డి, పవన్‌కుమార్, నాయక్, శ్రీధర్‌రెడ్డి, సంజీవరెడ్డి, వెంకటయ్యగౌడ్, సర్వయ్య, రుక్మారెడ్డి, నాయకులు, కార్యకర్తలున్నారు.

వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తా

చింతపల్లి : మండల పరిధిలోని మాల్ వేంకటేశ్వరనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే సంబంధిత అధికారులను వారి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. రాజకీయాల్లో సేవ చేయాలనే ఉద్దేశంతోనే వచ్చానని వ్యాపారస్తులకు వివరించారు. మార్కెట్ ఆవరణలో ప్రతిష్ఠించిన గణనాతుడిని దర్శించుకున్నారు. అనంతరం గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, అంగరేకుల గోవర్ధన్, మాజీ జెడ్పీటీసీ హరినాయక్, మాస భాస్కర్, ఉరే లక్ష్మణ్, ముడుగే మల్లేష్, మాజీ ఎంపీటీసీ శేఖర్, మాజీ సర్పంచ్ జంగయ్య, మధల కృష్ణ, పాలకుల కృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు రహీం, పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది


త్రిపురారం : నిడమనూరులో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి


నాగార్జునసాగర్ : కమలానెహ్రూ ఆస్పత్రిలో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

త్రిపురారం : ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి పథకంలో భాగంగా మంజూరైన చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులతో కలసి లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ వెంకటయ్య, విరిగినేని అంజయ్య, సత్యం, రామేశ్వరి మట్టారెడ్డి, ముంగి జ్యోతి, శివ, మారయ్య పాల్గొన్నారు.

కమలానెహ్రూ ఏరియా ఆస్పత్రి తనిఖీ

నాగార్జునసాగర్ : స్థానిక కమలానెహ్రూ ఏరియా ఆస్పత్రిని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ భానుతో కలిసి వార్డుల్లోకి వెళ్లి రోగులతో మాట్లాడారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్లు వైద్యసిబ్బందితో సమావేశమయ్యారు. రక్త పరీక్షల వివరాలు రోగులకు త్వరగా వచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అన్నపూర్ణ వైస్ చైర్మన్ నాగరాణి, రామకృష్ణారెడ్డి నాగరాజు, రంగారెడ్డి ఉన్నారు.

నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

పెద్దవూర : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రదేశాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని దయ్యాలగండి వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. గతంలో నాగార్జున సాగర్ డ్యాం దిగువన ఆంధ్రా–తెలంగాణ కలిపే వంతెన వద్ద నిమజ్జనం చేసేవారని తెలిపారు. భద్రతా దృష్ట్యా ఈ సారి దయ్యాల గండి వద్ద నిమజ్జన పాయింట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనాలకు తగిన పార్కింగ్‌ను, నిమజ్జనానికి తగినన్ని క్రేన్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట సాగర్ సీఐ బీషన్న, ఎస్ఐ వీరబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, రామకృష్ణ, ఆర్ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

హాలియా : భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి కోరారు. మంగళవారం హాలియా పట్టణంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సలహాదారు నరేందర్ రెడ్డి, నాయకులు నాగరాజు, తదితరులు ఉన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు


ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ దేవ్‌సింగ్

మిర్యాలగూడ : ఫర్టిలైజర్ దుకాణాదారులు రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని , ప్రభుత్వ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని ఏడీఏ దేవ్‌సింగ్ అన్నారు. మంగళవారం దామరచర్ల మండలంలోని ఆయా ఫర్టిలైజర్ దుకాణాలను, పీఏసీఎస్ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా మండలంలో క్రాప్ లోన్ ఉండి రేషన్‌కార్డు లేక పంట రుణమాఫీ కాని రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ సదస్సును రైతువేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం రైతు రుణమాఫీ యాప్ ద్వారా వివరాలు నమోదు చేయబడుతాయని తెలిపారు. రైతు కుటుంబసభ్యులందరు ఆధార్‌కార్డు వివరాలు అందించాలని, యాప్ ద్వారా ప్రభుత్వానికి అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు పార్వతి, సైదులు, పీఏసీఎస్ సీఈఓ వెంకట్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న గ్రామస్తులు

కొండమల్లేపల్లి : మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామానికి చెందిన భూతరాజు సురేష్ పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతునికి భార్య, ఆరేళ్లలోపు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో గ్రామానికి చెందిన 37 మంది యువకులు రూ.48వేలు సేకరించి ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరస్వతి పాల్గొన్నారు.

గుణాత్మకమైన విద్యను అందించాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ కరుణాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా నిర్మాణంలో ఉన్న పనులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరు, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సామర్థ్యలను వెలికితీసి బావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బాణోతు సక్రు నాయక్, తాజా మాజీ సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి, ఎంపీఈఓ కొండల్‌రెడ్డి, కార్యదర్శి సైదానాయక్, బాలాజీ, ఉపాధ్యాయులు జానీపాషా, రామాంజిరెడ్డి, సైదిరెడ్డి ఉన్నారు.